Reg. No. 1118. విడిపత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Wednesday, 6-10-1943 No. 157

'ఆహారదుస్థితికి భారతప్రభుత్వము ప్రభుత్వపు ఏజంట్లూ బాధ్యులు'

ప్రభుత్వవిధానముపై ప్రొ. గంగూలీవిమర్శ

లండను, అక్టోబరు 5:—

ప్రొ॥ గంగూలీగారు 'లెనాల్డ్స న్యూస్' కు ఇల్లా వ్రాశారు:—

ఆహార దుస్థితికి కారకులైన నిల్వదార్లలోనూ, లాభాలు చేసేవాళ్ళలోను హెచ్చుమంది ప్రభుత్వ ఏజంట్లే. వీరు ప్రభుత్వ ప్రతినిధులుగ నియమించబడి మంచివ్యాపారాలు చేసుకొని మేటిలాభాలు చేసుకున్నారు. "భారత ప్రభుత్వం వారి తరఫున ఎంత సరుకును కొన్నారో ఏ ఏ విధంగా పంచిపెట్టారో వివరాలన్నీ ప్రభుత్వం తెలపాలి. 1940 నుంచీ ప్రభుత్వపు ఏజెంట్లుకొన్న ఆహారద్రవ్యాల లెక్కలను ప్రచురించవలసిందిగా బ్రిటిషు ప్రజలు కోరాలి. అల్లాంటి శ్వేతపత్రం ఒకటి ప్రచురించినట్లయితే ఇంత దుర్భరక్షామంలో కూడా లాభాలు చేసుకొనేవాళ్ళ సందర్భంలో ప్రభుత్వం జోక్యం కలుగజేసుకో లేదని వ్యక్తమౌతుంది.

భారతదేశంలోని క్షామ పరిస్థితి కంటకూ రాష్ట్రప్రభుత్వాలే కారణమని భారతస్వపరిపాలనార్హతను ఎమెరీగారు ఎత్తి పొడుస్తున్నారు. ఈ దుస్థితి కంటకూ రాష్ట్రీయ స్వాతంత్ర్యమే కారణమని ఎమెరీగారు ఆయన ఆంగ్లో-ఇండియను ముఠాయు ఖండఖండాతరాలకు చాటుతున్నారు. బ్రిటిషుప్రభుత్వం తమ కిష్టమైనపుడు ఈ రాష్ట్రీయ స్వాతంత్ర్యాన్నే తుదముట్టించటానికి వెరువలేదని ప్రపంచమంతా ఎరుగు.

కలకత్తాలోనూ గ్రామాల్లోనూ వందలాది క్షుధార్తులు మరణించే దృశ్యాలవివరాలు డెయిలీహెరాల్డు కలకత్తా విలేఖరి పంపినవి నిన్న ప్రచురించబడినవే.

బాల్కనుల దండయాత్ర

కొత్త మిత్రసేనలు సిద్ధంగా నున్నవి

స్టాక్‌హోం, అక్టోబరు 5:—

అమెరికా సప్తమదళము ఇతర కొత్త మిత్రసేనలు ఇటలీ ఏడ్రియాటికుకోస్తా పొడుగూ బాల్కనుల దండయాత్రకుగాను సిద్ధంగానున్నవని స్వెంస్కా డాగ్‌బ్లాడెట్ పత్రిక బుడాపెస్టు విలేఖరి యీవాళ తెలిపెను. ఈ మిత్రసేనలు బారెనుండి ఫాగియా వరకు కోస్తా వద్ద విడిసియున్నవి. వారి ఆధీనమున 6 నుంచి విమానాశ్రయాలుకలవు. త్రైరాజ్యాల సమావేశం ముగిసిన తరువాత బాల్కనుల దండయాత్ర ప్రారంభ మవునని నైరుతి యూరోపులో రాజకీయవర్గాలు అనుకొంటున్నటు విలేఖరి చెప్పెను.

కేంద్రప్రభుత్వం జోక్యంచేసుకోవాలి

న్యూస్‌క్రానికల్ వ్యాఖ్య

లండను, అక్టోబరు 6:—

బంగదేశ క్షామాన్ని గూర్చి న్యూస్‌క్రానికల్ ఇవాళ సంపాదకీయంలో ఇల్లావ్రాసింది:—"బంగరాష్ట్రమంత్రివర్గం విమర్శకు స్పష్టంగా తావిచ్చిందన్న మాట విదితమే. రాష్ట్రీయప్రభుత్వం స్థితప్పచేసిందని చెప్పి ఊరుకుంటే కేంద్రప్రభుత్వం కాని, బ్రిటిషు ప్రభుత్వంగాని నిందను తప్పించుకొనజాలవు. బెంగాల్ ప్రభుత్వానికి వ్రాతపూర్వకంగా ఏ మి మరతులిచ్చినా మహాక్లిష్టస్థితి వచ్చినపుడు జోక్యం చేసుకోవటం భారత ప్రభుత్వధర్మం. ముఖ్యంగా బంగప్రభుత్వం వశంకాని ఇల్లాంటిపరిస్థితులలో జోక్యం చేసుకోవలసిన అగత్యం నువ్యక్తం. బ్రిటిషుప్రభుత్వపు సందర్భం గూడా తద్వత్తే. యుద్ధనిర్వహణంలో భారతదేశానికి హుకుంలు జారీచెయ్యటానికి మన ప్రభుత్వం వెనుదియ్యలేదు. యుద్ధం ఆఖరైందాకా స్వపరిపాలనమాట ఎత్తటానికి వీలులేదనికూడా చెప్పారు. యుద్ధం రాకపోతే ఇల్లాంటి విపరీతస్థితి వచ్చేదికాదు. అల్లాంటప్పుడు మనం బాధ్యత లేదనుకుంటే పోతుందా? ఇప్పుడీతప్పు కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వానికి పంచిపెట్టడం తక్షణం చేయవలసిన పనికాదు."

ప్రతిష్టంభనపరిష్కారం

బ్రిటను బాధ్యత

డాబీగారి ప్రకటన

లండను, అక్టోబరు 5:—

ఇండియాలీగువా ఏర్పరచిన ఇండియా సమావేశాన్ని గూర్చి పార్లమెంటు సభ్యుడగు విలియం డాబీగా రీక్రింది ప్రకటనను గావిస్తున్నారు:—

భారతదేశంలో పెద్దమార్పు రావటానికి చర్య గైకోవాలని బ్రిటిషు ప్రజలు కోరుతున్నారు. పరిపాలనలోని దోషాలవల్లా చేతగానితనము వల్ల భారతదేశంలో దుర్భరక్షామం వచ్చింది. ఇదేసమయంలో కపటియగు, బలవంతుడును అయిన శత్రువు సరిహద్దున పొంచియున్నాడు. భారత ప్రతిష్టంభనను వెంటనే పరిష్కరించుమని ప్రభుత్వంపై వత్తిడితేవాలి. ఎమెరీ పద్ధతి మారాలి. రాజకీయఖైదీలను వదలిపెట్టాలి. జాతీయప్రభుత్వాన్ని స్థాపించాలి ఈ విషయాలన్నిటిలో బ్రిటిషుప్రజలకు ప్రభుత్వానికి నచ్చచెప్పవలసిన బాధ్యత ఎంతో వుంది. ఇండియా సమావేశం అక్టోబరు 10 వ తేదీన లండనులో జరుగుతుంది. డాబీగారు అధ్యక్షత వహిస్తాడు.

హెరాల్డ్ అలెగ్జాండరు హితవు

లండను, అక్టోబరు 5:—

ఫ్రెండ్సు ఆంబ్యులెన్సులో ఉండి ఇండియానుంచి ఇప్పుడే తిరిగివచ్చిన హెరాల్డ్ అలెగ్జాండరు లేఖను మాంచెస్టరు గార్డియన్ ప్రచురించింది.

భారతదేశంలో క్షామపరిస్థితులను అలెగ్జాండరుగారు వివరిస్తూ "ఇప్పటికీ రాజకీయ వివాదాలు ఇండియాలో పెచ్చుపెరిగినయ్. అల్లాంటిసమయంలో అది చేతులారా తెచ్చుకున్న దనటమూ, బెంగాల్ మంత్రివర్గం దాన్ని తెలివితేటలుగా ఎదుర్కొలేకపోయినదనటమూ, అందుకో సమే భారతదేశం స్వపరిపాలితార్హం కాదనటం వల్లా మనకు ఒరిగిపడేదేమీ లేదు. అక్కడకు పంపవలసింది ఆహారం. ఏమాత్రం సరుకు పంపినా అక్కడి బ్లాక్ మార్కెటులో నుంచి సరుకు బయటపడటానికి ధరలు తగ్గటానికి తోడ్పడుతుంది, అన్నారు. పైలేఖను సంపాదకీయంవ్రాసిన పుటలోనే ప్రచురించి గార్డియన్ సంపాదకీయంలో అందలి భాగాలను ఉల్లేఖిస్తూ ఇల్లావ్రాసింది:-సాకలు ఇబ్బంది వెనకటంతగా లేదు. సాకలు అవసరం అని ప్రభుత్వం తలచుకుంటే లభించకపోవు. ఈ క్షామ సమస్యను అత్యావసరంగా పరిష్కరించాలి. అది మనవల్ల సాధ్యం అవుతుంది, దాన్ని పరిష్కరించటానికి మనం ఒక్కగంతున ముందునకు రావాలి.

మోగిలేవుకు 20 మైళ్లలో రష్యనుసేనలు

మాస్కో, అక్టోబరు 5:—

రష్యాలో శరదృతువర్షములు కొలదివారాల క్రిందటనే ప్రారంభమై యుండవలసినది. కాని యిప్పుడు అవి ప్రారంభమైనవి. ఈ వర్షములలో రస్తాలన్నియు బురదతో నిండియున్నవి. రష్యను మోటారులారీలు ముందుకు పోవుట సులభసాధ్యంకాదు ఇదివరలో రష్యనుసేన ఒక్కమారుగా రోజుకి 5 మైళ్లు లేదా 10 మైళ్ల వరకు కూడా ముందుకు పోగల్గుతూ ఉండేది. ఇప్పుడు ఒక్కమారుగా అరమైలుకంటె ఎక్కువదూరం రష్యనులు పోలేకుండా ఉన్నారు. అయినప్పటికీ రష్యనులు జర్మనులను వెనుకకు త్రోసివేయుచు ఒత్తిడి కలుగజేయుచునే యున్నారు. రష్యను సేనలు గమనవేగం మందగించిన యీ సందర్భంలో జర్మనులు తమ ధాటి ఎక్కువగా చూపించి ఎదురుదాడులను ఎక్కువగా చేయుచుండగలరు.

వైటెస్కు- మోగిలేవు- గోమెలు

వైటురస్కీలోని వైటెస్కు - మోగిలేవు - గోమెలు పట్టణములందు జర్మనులు బలమైన స్థావరములేర్పరచుకొని యున్నారు. ఆ మూడు పట్టణముల వరుసలలో జర్మనులు బాగా ఎదురించి పోరాడుచున్నారు. కాని యీ వైటెస్కు-మోగిలేవు-గోమెల పట్టణముల లైనుకు 20 మైళ్ల దూరంలో ఇప్పుడు రష్యనుసైన్యం చేరియున్నది.

నార్వేలోని జర్మను అధికారం క్రిందనున్న రేడియోలో ఇట్లు ప్రకటింపబడెను.

వైటెస్కురంగంలో 8 చోట్ల రష్యను సేనలు జర్మనుసేనలను భేదించుకొని ముందుకు పోగల్గెను.

గోమెలు, మోగిలేవు, వైటెస్కు నగరములు రష్యనుల వశమగుటకు సిద్ధంగా ఉన్నవి. ఆమూడునగరములలో జర్మనుసేన ప్రమాదావస్థలోనున్నది. వైటెస్కు నగరం వైపున అక్టోబరు 5 తేదిని రష్యను సేన ముందుకు సాగి 46 గ్రామాలను ఆక్రమించెను.

వాల్టర్నోకు ఉత్తరంగా జర్మను తిరోగమనము

లండను, అక్టోబరు 5:—

ఫ్రాన్సులోని విచీరేడియో ఇట్లు ప్రకటించెను:—వాల్టర్నోనదికి యింకా ఉత్తరంగా జర్మనుసేనలోని ప్రత్యేకభాగం వెనుకకు వెడలిపోవుచున్నది. కెస్సర్లింగు సేనాధియొక్క జర్మనుసేనలు దక్షిణ ఇటలీలోని మధ్యభాగంలోని పర్వతములలో చాలా వెనుకకు లోలోపలికి వెడలిపోవుచున్నవని మిత్రమండలి యుద్ధకార్యాలయము నేడు ప్రకటించెను.

ఇటలీ పశ్చిమకోస్తానుండి తూర్పుకోస్తావరకు ఇటలీకి అడ్డంగా 4 లేక 5 జర్మను డివిజనులసేన కలదనియు, యీ జర్మనుసేన అంతకంతకు ఎక్కువ తీవ్రంగా ఎదిరించి పోరాడుచున్నదనియు మిత్రమండలి యుద్ధకార్యాలయం అధికారరీత్యా ప్రకటించెను.

పశ్చిమకోస్తామీద దక్షిణఇటలీలో (1) పొమిగ్లియానో (2) కొపోడిచినో అను రెండు ముఖ్యమైన విమానాశ్రయములను అమెరికనుపంచమసైన్యం నేపిల్సుకు ఉత్తరంగా ముందంజవేయుచు మార్గమధ్యమందు ఆక్రమించెను.

మాంటిసార్చియో పట్టుకొనెను

నేపిల్సుకు యీభాగ్యం గా 26 మైళ్ల దూరంలో ఉన్న మాంటిసార్చియో అను పట్టణమును అమెరికను సైన్యం ఆక్రమించెను. ఇందువల్ల బెనెవెంటోనుండి సన్నని మార్గంగుండా పోవుచున్న అమెరికనుసేన మాంటిసార్చియోవద్ద విశాలప్రదేశంలో విస్తరించగలదు.

జనరలు క్లోవరు తప్పించుకొనివచ్చెను

కైరో, అక్టోబరు 5:—

రోమునగరమునకు 75 మైళ్లు తూర్పుగానున్న సుల్మోనానుండి జనరలు క్లోవరుగారు తప్పించుకొనివచ్చి బ్రిటిషుసేనలతో కలిసికొనిరి.

దక్షిణ ఇటలీలో తూర్పుతీరమున అనగా అడ్రియాటికుకు కోస్తా వెంట బ్రిటిషు అష్టమసైన్యం ఉత్తరంగా ముందుకు పోవుచునే యున్నది. ఆ తూర్పు కోస్తాకు ఎగువగా పెస్కోలీ అను రేవులో కొత్తగా కొన్ని బ్రిటిషు సేనలు దిగుటవల్ల కోస్తా వెంట మెట్టమార్గమున పోవుచుండెడి బ్రిటిషు సేనలవుకో గమనమున కది సహాయకారిగా యున్నది.

బార్తలోమియోను జర్మనులు ఖాళీచేసిరి

అష్టమ సైన్యం 8 మైళ్లు ముందుకు పోయెనియు ఫాగియాకు 28 మైళ్లు పడమరగానున్న సానే బార్తలోమియో అను ప్రాంతమును జర్మనులు ఖాళీచేసిరనియు నేటి సాయంకాలం జర్మను రేడియోలో ప్రకటింపబడెను.

బెంగాలు ఆహారసమస్య: మూర్‌గారికి సర్కార్ జబాబు

కలకత్తా, అక్టోబరు 5:—

బెంగాలు ప్రధానమంత్రికి తోడ్పడవలసినదని ఆర్థరు మూరుగారు చేసిన ప్రకటనకు సమాధానముగ భారతప్రభుత్వ మాజీ వాణిజ్యసభ్యుడైన శ్రీ నళినీరంజన్ సర్కారుగారి రీక్రింది ప్రకటనను గావిస్తున్నారు:—

ప్రస్తుతం బెంగాల్‌లో ఏర్పడివున్న క్లిష్టస్థితికి, క్షోభకు విరుగుడు ఒక్కటేవుంది. ఇతరరాష్ట్రాలనుంచి, విదేశాలనుంచి తగినన్ని ఆహారపదార్థాలను తెప్పించటానికి, వివిధ జిల్లాల అవసరాలనుబట్టి న్యాయంగా పంచటానికి అధికారం ఉండి ఇందుకుగాను రహదారులపై కంట్రోలు కలిగిన ఒకే అధికారం అవసరం. ఆఅధికారి తనకు అనువైన ఏర్పాట్లు చేసుకోవచ్చు. అల్లాంటి ఒకే అధికారం లేకపోవటంవల్ల వివిధవ్యక్తులు అడ్డదిడ్డాలుగా పనిచేస్తూ విరుద్ధంగా ప్రకటనలు చేసుకుంటూ పోవటం చివరకు జనానికి తిండిలేకుండా పోయే దుస్థితి తటస్థిస్తుంది. అఖిలపక్ష మంత్రివర్గా న్నేర్పరచినంత మాత్రాన ఈ సమస్య పరిష్కార సుయ్యేదికాదు. అది ప్రజలలో కొంతవరకు ఇప్పటికన్న ఎక్కువగా విశ్వాసాన్ని జనింపజేసి, ఆవిధంగా తోడ్పడవచ్చును. మూర్‌గారు నన్ను తోడ్పడమని కోరాడు. ప్రభుత్వం అడిగినప్పుడల్లా సేనింతవరకు చేతనైనంత సహాయం చేస్తునే వచ్చాను. హృదయపూర్వకంగా ఆహారసమస్యా పరిష్కారానికి యథాశక్తిని కృషిచేస్తున్నవారెవరి అవహేళనతో మనకు పనిలేదు. ఒకవ్యక్తి అధికారంలో క్లిష్టస్థితి నెదుర్కొంటున్నాడన్నంతమాత్రాన సహాయం చెయ్యటం సంభవం కాదు. బెంగాల్‌లో ఆహారసమస్యను పరిష్కరిద్దామంటే హర్షించని పక్షం, తోడ్పడనిపక్షం వారు తెలిసినంతవరకూ లేదు. ఆ సహకారం సఫలం కావాలంటే అది నిజమైదీ, హృదయపూర్వకమైందీ అవాలి. కలసి పని చేద్దామనే ఆతురతా, సత్సంకల్పమూ ఉభయపక్షాలకూ ఉండాలి. ఆహారసమస్యాపరిష్కారానికి నిజమైన సహకారాన్ని ఆర్థిస్తే రాకనూపోదు. అల్లా చెయ్యనివాణ్ణి ప్రజా నీకం హర్షించక తృణీకరిస్తుందని ప్రతివాడికి తెలుసును. కడుపుమాడే జనానికి పార్టీ తగవులతో పనిలేదు. బుద్ధిగలవా డెవ్వడూ గతాన్ని గూర్చి తర్కిస్తూ కాలాన్ని వృథా చెయ్యడు. వర్తమానంలోనూ భవిష్యత్తులోనూ ఏ మి చెయ్యటమనే ఆలోచించుకోవాలి. జనక్షోభను మాన్పడానికి అనధికారసంస్థలు యథాశక్తిని తోడ్పడుతునే ఉన్నాయి. అధమం కలకత్తాలోనూ, మిన్నపూరులోనూ వీరికృషి కనిపిస్తూనేవుంది. ప్రభుత్వవిధానాన్ని డా॥ ముఖర్జీగారు ఖండిస్తున్నారని మనకందరికీ తెలిసిందే. ముఖర్జీ ఎంతమాత్రం వద్దు దాచుకోకుండా ఆహారకరువును నివారించటానికి ఆహారాత్రాలు కృషిచేస్తున్నాడన్నమాట జగద్విదితమే. అధికారేతర సంస్థలకు ప్రభుత్వం ఏకీతిగా సహాయం చేస్తున్నా కాదని త్రోసివెయ్యటంలేదు.

ప్రతిష్టంభన పరిష్కారం

ఇక రాజకీయ ప్రతిష్టంభన పరిష్కారం ప్రధాన రాజకీయ కక్షల వైఖరిపై ఆధారపడి, యావద్భారతదేశానికి సంబంధించి వుండి. రాష్ట్రాలలో సహకారం సౌమ్యంగానడిస్తే ఆఖరు పరిష్కారానికి తోడ్పడవచ్చు. సర్ నాజిముద్దీన్ గారి కిల్లాంటి సహకారంచేసినా లాభంలేదని నా భయం. సర్ నాజిముద్దీన్ గారంటే నాకు గౌరవం తక్కువకాదు. ముస్లిం ప్రజల్లో ఆయనకున్న పలుకుబడిని కాదనటంలేదు. ఇది వ్యక్తులకు సంబంధించిన సమస్యకాదు. అత్యంత క్లిష్టత ప్రజానురంజకత, పరిష్కారసాధనాలు కావు ఆయన అవలంబించే పద్ధతిపై సర్వయూ ఆధారపడివుంటుంది. సహకారం కోసం ప్రయత్నించదలచుకుంటే అది సఫలం కావాలంటే అఁగీకృతమైన పద్ధతిపై ఆధారపడి ఉండాలి.

గఫూరు ఖానుగారు

ప్రత్యేకసౌకర్యాలను తిరస్కరించారు

పెషావరు, అక్టోబరు 4:—

ఖాను అబ్దులుగఫూరుఖానుగారిని యిప్పుడుకూడా అబ్బోటాబాదులోని చెరసాలలోనే వుంచారు. హరిపూరులో వకడాకు బంగళాలో వీరిని వుంచడానికి ప్రభుత్వంవారు నిశ్చయించారు. ఈ సంగతిని ఖానుగారికి తెలియజేశారు. నన్నొక్కనిని మాత్రమే యీ బంగళాలో వుంచేయెడల యిందుకు నేనంగీకరించను. సరిహద్దురాష్ట్రంలో అన్ని చెరసాలలలోను వుంచబడిన రెడషర్టుదళం వారిని రాజకీయ ఖైదీలను యావన్మందిని కూడా హరిపూరు తీసుకొనివచ్చి నాతో పాటు వీరిందరినికూడా యీ బంగళాలో ఉంచేయెడల దీనిలో వుండడానికి నేనంగీకరిస్తాను, లేకపోతే నేనీచెరసాలలోనే యీ కొట్టులోనే వుంటాను అని ఖానుగారు అధికారితోనిష్కర్షగా చెప్పారుఅనితెలిసింది.

ముసోలీని పతనము: బడాగ్లియో కథనము

దక్షిణ ఇటలీ, అక్టోబరు 5:— దక్షిణ ఇటలీలోని ఒక చిన్న పట్టణమందు మార్షలు బడోగ్లియోయొక్క ప్రభుత్వపీఠము ఇప్పుడు ఏర్పడియున్నది. అచట కొందరు యుద్ధవార్తా పత్రికా విలేఖరులతో బడోగ్లియో సంభాషించుచు ఈక్రింది విషయములను తెలియచేసెను.

ముసులోనీ తన పదవికి రాజీనామా యిచ్చుటకుపూర్వం ఒకమారు హిట్లరును కలిసికొని మాట్లాడెను. కాని అప్పుడు కడుపులో ఒక వ్రణమువల్ల ముసులోనీ బాధపడుచుండెను. అందువల్ల హిట్లరును ఆడుగదలంచిన విషయమై ముసులోనీ అడుగలేకపోయెను. ఈ యుద్ధంతో తాను సంబంధం వదలుకోదలంచుకున్నానని హిట్లరుకు ముసులోనీ తెలియజేయగోరుచుండెను. కాని ఆ సమావేశంనాడు ఆ విషయమై హిట్లరుతో ముసులోనీ చెప్పలేకపోయెను.

జూలై 24 తేదిరాత్రి ఫాసిస్టుగ్రాండు కౌన్సిలు సమావేశమయ్యెను. ఆ సమావేశమునకు కౌంటుకియానోగారు, గ్రాండీగారు, బొట్టాయిగారు (విద్యాశాఖా మంత్రి) హాజరై, ముసులోనీయొక్క వ్యవహారధోరణిని పూర్తిగా ఆ రాత్రి యంతయును ఖండించుచు మాట్లాడిరి. చిట్టచివరకు వోట్లు లెక్కచూడగా ముసులోనీ పక్షమున 5 గురు మాత్రమే వోటు ఇచ్చిరి. అతనికి ప్రతికూలంగా 19 మంది వోటు ఇచ్చిరి.

హిట్లరు ముసులోనీ సమావేశ వివరములు

ఫెల్ట్రెవద్ద జూలై 19 తేదిని హిట్లరును ముసులోనీ కలిసికొని మాట్లాడినప్పుడు, ముసులోనీ చెప్పదలంచుకొన్నది అంతయును హిట్లరుకు ఎందుచేత తెలియజెప్పలేదనే విషయమై పైజెప్పిన మంత్రులు ముసులోనీని తీవ్రముగా ఖండించుచు మాట్లాడిరి. ఈ యుద్ధమును ఇటలీదేశం ఇంకా సాగించుటకు సాధ్యంకాదనే విషయమును హిట్లరుకు ముసులోనీ తెలియజేయదలంచియుండెను. ఆ సమావేశంలో హిట్లరే ముందుగా ప్రసంగం సాగించెను. ఏకధాటిగా రెండుగంటలసేపు హిట్లరు మాట్లాడెను. ఇటలీలోని విమానాశ్రయములన్నియు తన యుద్ధతంత్ర వినియోగార్థం కానలెననియు ఇంకేవో విషయములున్నూ హిట్లరు ముందుగా చెప్పెను. హిట్లరు తన ప్రసంగం ముగించినపిమ్మట, యుద్ధంతో సంబంధం ఇటలీ వదలుకో దలుచుకున్నదనే విషయం హిట్లరుకు తెలియజేయుటకు ముసులోనీకి ధైర్యం చాలలేదు. అటుపిమ్మట ఆ సమావేశం అంతటితో ముగిసెను. ఆనాటిరాత్రి ఫాసిస్టుగ్రాండు కవున్సిలు సమావేశం జరిగెను. ఆ సమావేశంలో ముసులోనీయొక్క ఉత్తరగతి నిర్ధారణ అయిపోయినది. అందువల్ల మరునాడుదయం ముసులోనీ తనపదవిని వదలుకొనుచు ఇటలీరాజు వద్ద తన రాజీనామా దాఖలుచేసెను.

రాజీనామా అనంతర కథావృత్తాంతం

ముసులోనీ స్థానే తాత్కాలికంగా ప్రభుత్వాధికారమును వహించవలసినదని బడోగ్లియోను ఇటలీ రాజు కోరెను. ఆ ఉదయమే రోమునగరంలోని బారకీచులలో సైనికుల పహారాలో ముసులోనీ ఉంచబడెను. అతనికి ప్రమాదం కలుగకుండా అంగరక్షగా ఇటాలియను సైనికులు ఉంచబడిరి. ఆనాటిరాత్రి బడోగ్లియోకు ముసులోనీ ఒక ఉత్తరమువ్రాసెను. తనకు అంగరక్షగా కాపలాగా సైనికులను ఉంచినందుకు తగిన కృతజ్ఞతను తెలియజేయుచు ముసులోనీ ఆ ఉత్తరములో బడోగ్లియోకు వ్రాసెను. అంతటితో "ఫాసిజం" ఇటలీలో అంతరించెను. కుల్లిన పండువలె అవి రాలిపడిపోవుటకు అప్పటికి కాలము పరిపక్వమయ్యెను. ఫాసిస్టుపార్టీ యావత్తు విచ్ఛిన్నమగుటకుగాను, ముసులోనీని ముందుగా ఆపార్టీ నాయకత్వమునుండి తొలగించుట అవసరమైనది. కారణమేమనగా ముసులోనీ

(4 వ పేజీ చూడుడు)

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున అనాదిగానున్న గొప్పమ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

హెడ్ ఆఫీసు: బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులపై ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:

యస్.ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు, మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు: సేలం.

గత 71 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

జాబ్‌కో

దొరికేచోట

చాలామంది ఇంకోరకం కొనరు

వారు చేసేదే సరి

No. 1

AJAXITE ROLLS

గరుకు కాగితాలను తెప్పించుకొనేటప్పుడు

జ్ఞప్తి ఉంచుకొనండి

ఫ్లింట్ (ఇసుక) గార్నెట్ ఎమెరీ అజాక్సైట్ పేపర్ గుడ్డ డిస్కులు రోల్స్ బెల్టులు టేపులు వగైరా, వగైరా.

కొయ్యపరిశ్రమలో గరుకుకాగితాల ఉపయోగం చాలా ముఖ్యమైనది. ముడి సరుకులలో ముఖ్యమయినది కావడంవల్ల ఆఖరు మెరుగుకి విశేషులయిన కొనుగోలుదారులు అజాక్స్ గరుకు కాగితాలను ఎన్నుకొంటారు. చక్కని సామానులకు, కొయ్యసామానులకు అజాక్స్, చిత్రిక సామానులను వాడండి.

అజాక్స్ ప్రొడక్ట్స్ లిమిటెడ్. 106, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

మేనేజింగు యేజంట్లు: మురుగప్ప అండ్ సన్సు

దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజెంట్లు: మార్షల్ సన్స్ అండ్ కో. (ఇండియా) లిమిటెడ్. పోస్టుబాక్సు నెం. 141 : : మద్రాసు

A. S.—K. 9

WANTED

APPLICATIONS ARE INVITED FOR two posts of lady lecturers in the National War Front Organization of the Kistna District. Applicants should be graduates of a recognised University and must be well able to speak and write telugu. In the alternative, they should possess Telugu Vidwan qualification and be good at speaking with a working knowledge in English. Salary up to Rs. 125/- per mensem. Last date for receipt of applications by the Collector, Kistna Chilakalapudi is 15—10—1943.

(Sd.) D. MAHANTY,
Collector, Kistna.

ప్రకటన

ఆంధ్రా యూనివర్సిటీ, గుంటూరు

డిగ్రీలను, సైటిల్సును ప్రసాదించుటకు రాబోయే పట్టప్రదానోత్సవము 1948 సం. డిసెంబరు 11 వ తేదీ శనివారం నాడు మధ్యాహ్నం గం. 3-30 కు గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాలలోని అసెంబ్లీ హాలులో జరుపబడును. యీ కాన్వొకేషనులో డిగ్రీలు, కేవలం సైటిల్సును తీసుకొనగోరు అభ్యర్థులు తమ దరఖాస్తులను, నిర్ణీత ఫారములలో వచ్చేనెల నవంబరు 25 వ తేదీ లోపుగా రిజిస్ట్రారుగారికి పంపుకొనవలెను. అచ్చు దరఖాస్తుఫారములు యూనివర్సిటీ ఆఫీసునుండి పొందవచ్చును.

(అనుమతిని)

యూనివర్సిటీ ఆఫీసు, గుంటూరు
తే 28-9-43

కె. వి. గోపాలస్వామి,
రిజిస్ట్రారు

పెండరు నోటీసు

ఆయిల్ క్రెస్సుడు గుడ్డలకు పెండర్లు కోరబడుచున్నవి

దాదాపు 4½00,000 గజాలఆయిల్

క్రెస్సుడు గుడ్డలు (ముఖ్యంగా బొంబాయి మద్రాసులలో వున్నవి.) బొంబాయి, మద్రాసు, అహమ్మదాబాదు, మహజహాన్‌పూరు, ఆగ్రా, కలకత్తాలలోని ఆర్డినెన్సు క్లోతింగు ఫ్యాక్టరీలలో అమ్మకానికిసిద్ధముగా నున్నవి. ఈగుడ్డ 39" అండ్ 36" అంగుళాల వెడల్పుగల చుట్టలలో (Rolls) నున్నవి. పసుపుపచ్చ, (Bright Yellow) ఆకుపచ్చ రంగులలో (Olive Green) కలవు. వాటర్ ప్రూఫు ప్యాకింగు, రెయిన్ కోట్లు మొదలగు వాటికి పనికివచ్చును. న్యూఢిల్లీలో చీఫ్‌కంట్రోలరు ఆఫ్ పర్చేజి (సప్లయి డిస్పోజలు సెక్షను వద్దను, బొంబాయి, మద్రాసు, యు. పి. అండ్ బెంగాలు, ఆగ్రాల క్లోతింగ్ కంట్రోలర్లవద్దను శాంపిల్సుచూచి యితర వివరములు తెలిసికొనవచ్చును.

(2) వీటినికొనగోరువారు, ఉన్నచోటనే దెలిసికి తీసికొనుటకు గజము 1 టికి వారి ఆఫరును తమ స్వంత లెటరుఫారములో వ్రాసి ది 15-10-43 తేదీలోగా చీఫ్ కంట్రోలరు ఆఫ్ పర్చేజి (సప్లయి) న్యూ ఢిల్లీ ఆఫీసుకు చేరులాగున పంపుకొనవలెను.

(3) స్టోరులో నున్న గుడ్డ విషయము నందు పెండరుదారులు పూర్తిగా తృప్తిపడియుండ్వారనే మరతుపైననే వారి పెండర్లు విచారింపబడును. కాబట్టి స్టోరులోని గుడ్డ విషయమై యీ ఆఫీసువారు యెట్టి బాధ్యతయు వహింపరు. అందువల్ల మీ ఆఫరును పంపుకునే ముందుగా స్టోరును బాగా పరీక్షించుకొనవలసినదిగా సలహా యివ్వడమైనది. డబ్బు, రొక్కం రూపముగా దెల్లించి, సరుకు 7 రోజులలో తీసుకొనిపోవలెనను ముఖ్యమరతుపైననే యీ గుడ్డ అమ్మబడును.

(4) కవర్లపైన "Tender No. SY/ D1/ 5890 Due on 15-10-1943 by 4 P. M." అని వ్రాయవలెను.

15-10-1948 తర్వాత 30 రోజులవరకు అంగీకారమునకు ఆఫర్లు అమలులోనుండును.

(సం) ఎస్. హంజా అలి,
for చీఫ్ కంట్రోలర్ ఆఫ్ పర్చేజ్ (సప్లయి.)

రు.5/8లకు అందమైనచీరెలు
(సరుకు నాడుదల అమ్మకము)

అందమైన డిజైను, అందమైన రంగులు. గజం 5 లగాయతు 44 లగాయతు ఓణీలు. ఒక్కొక్కటి రూ. 5/8. (పోస్టు ఖర్చు మీరు పెట్టుకొన్నచో పోస్టేజి ఉచితము). ఒక్క జతకన్న ఎక్కువ అక్కరలేదు. జాబులన్నియు ఇంగ్లీషులోనే వ్రాయవలెను.

RENUKA M. D. L. STORES,
P.O. Falakata, Jalpaiguri.

శగలకు రామబాణం
మనోహరదంది
ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శగరోగములకు, స్త్రీల కనుమవ్యాధులకు, మూత్రవ్యాధులకు వజ్రాయుధము.
సీసా 1-కి గు. 1-8-0. అనుపానమునకు చందిని అత్తరు సీసా అ. 8/- వి. పి. అ. 9.
పి. శి. ఏ. అండు కంపెనీ,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ప్రకటన

రేపు మహర్నవమి యగుటచే, మా కార్యాలయమునకు సెలవు. రేపు ఆంధ్రపత్రిక వెలువడదు. తిరిగి శుక్రవారము వెలువడును.

మేనేజరు.

గంటలపంచాంగం

స్వభాను సం॥ ఆశ్వయుజ శు॥ అష్టమి 1943 సం॥ అక్టోబరు 7 గురువారం

సూ॥ అ ఉ 11-12 పూర్వాహ్ణ మ 1-2 అపరా 8-32 ల 10-2 కు.

శు॥ నవమి అక్టోబరు 8 శుక్రవారం

సూ॥ అ ఉ 8 55 దశమి తె 6-34 ఉ సు ఉ 11-31 పర్వం మ 3-15 ల 4-44 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ ఆశ్వయుజ శు॥ సప్తమి బుధవారము

క్వైనా రేషనింగు ఏర్పాటులు

ఈ రాష్ట్రము నందు మిటీవల మలేరియా జ్వరములు విపరీతముగ విజృంభించుచున్నవి. రాష్ట్రమునందే పట్టణము గాని పల్లెగాని, మలేరియా వ్యాధియొక్క స్వేచ్ఛా విహారమునకు గురి కాకుండ తప్పించుకొనుచున్నటుల గనుపింపదు. మలేరియా జ్వరములకు పరమౌషధముగ పరిగణింపబడుచున్న క్వైనా యందున కిటీవల నేర్పడిన కరవు కూడ, ఈవ్యాధియొక్క వ్యాప్తికిని ప్రజల నిస్సహాయస్థితికిని, కొత్త కరకు దోహద మొసగుచున్నది. మలేరియా జ్వరము లీ దేశమున స్థిరనివాస మేర్పరుచుకొనుచున్న విషయము గాని, క్వైనాయే మలేరియా జ్వరనివారణ కింతవరకును ప్రపంచమునకు దెలిసిన సులభమగు ఓషధి యనువిషయము గాని ఈ దేశమునందలి అధికారవర్గములకు దెలియనిది గాదు. అయినను, ప్రభుత్వమువారింతవరకు శామందును గావా మొదలగు విదేశములనుండి దిగుమతి జేసుకొనుటతో సంతృప్తి జెందుచుండిరేగాని, క్వైనా ఉత్పత్తియందు దేశమును స్వయంసమృద్ధముగ నొనర్చుట కెత్నించి యుండలేదు. ఆ యలసతవలననే, జావా ద్వీపమును జపాను ఆక్రమించుకొనిన నాటి నుండియు, ఈ దేశమునందలి ప్రజలు క్వైనా విరివిగ లభింపక సకల కష్టములకు గురి గావలసి వచ్చుచున్నది.

మదరాసు ప్రభుత్వమువారి సందర్భమున— దేశమునందు లభించు పరిమితమగు క్వైనా యందును, నిజముగ వ్యాధిపీడితులగువారికి సరసమగు వెలల కందుబాటు చేయుటకుగాను-ప్రకటించిన నిబంధనల లక్ష్యము ప్రశంసార్హమే యగుటకు సందియము లేదు. ఆ నిబంధనల క్రింద, రిజిస్టర్డు మెడికలు ప్రాక్టిషనర్లు, తమ రోగులకు గావలసిన క్వైనాను, లైసెన్సు పొందిన కెమిస్టులనుండిగాని, ప్రభుత్వమువారి స్టోర్సునుండిగాని కంట్రోలు వెలలకు పొందవచ్చును. నీవివలన ప్రైవేటు ప్రాక్టిషనరుల వద్ద చికిత్స నొందుచుండు లక్షల కొలది మలేరియా బాధితులకు సరసమగు వెలలకు క్వైనా మందు లభించును. కాని అధికార వర్గమువారి రిటీవల ఎల్. ఐ. ఎం. వైద్యులకీ సదుపాయమును నిరాకరించుచు ఉత్తరువుల జారీ చేయుట చాలవిపరీతముగనున్నదని చెప్పక తప్పదు. ప్రభుత్వము వారి చర్యనుసమర్థించుకొనుటకు కెట్టి కారణములనుగాని దెలిపి యుండలేదు. ఎల్. ఐ. ఎం వైద్యులందరును, ప్రభుత్వమువారేర్పరచిన వైద్య విద్యాలయమున అల్లోపతి, ఆయుర్వేద వైద్యములు రెంటినీ గూడ పూర్తిగ అభ్యసించిన శాస్త్రజ్ఞులు. ప్రభుత్వమువారే వీరిని వైద్యవృత్తి ననుసరించుట కర్హులని ప్రకటించి లైసెన్సుల నొసగి అనుపత్రరము దేశములోనికి పంపుచుండిరి. ప్రమాణపత్రముల పురస్కరించుకొనియే అనేక జిల్లాబోర్డులును, పురపాలక సంఘములును పంచాయతీలును, ప్రజా సౌకర్యార్థ మేర్పరచిన వైద్యశాలలలో ఎల్. ఐ. ఎం. లను వైద్యాధికారులుగ నియమించుచున్నారు. అట్టి చో ఎల్. ఎం. పి. లకు మాత్రము క్వైనా ధరకు క్వైనా లభించు సౌకర్యము లొనగి. ఎల్. ఐ. ఎం. లకు నిరాకరించుటకు కారణము మహాహ్యము.

డాక్టరు కూచిభొట్ల వేంకటేశ్వరశర్మగారు, మొన్నటి పత్రికయందు సూచించినట్లు ఈ రాష్ట్రమునందలి వివిధ ప్రాంతములలో, అందు ముఖ్యముగ పల్లెటూళ్లయందు, సుమారు వేయిమంది ఎల్. ఐ. ఎం. లు ప్రజాసేవ యొనర్చుచున్నారు. మలేరియా జ్వరము పట్టణములలో కంటెను, పల్లెటూళ్లయందధికముగ వ్యాపించియున్న దనువిషయము గాని, పేదగను పల్లెటూళ్ల ప్రజలు, క్వైనాను హెచ్చు వెలలొసగి అక్రమ వ్యాపారస్తులనుండి కొనజాలరనగాని, అధికారులకు తెలియనిదిగాదు. కంట్రోలు ధరలకు క్వైనాను కొనుటకు పదుపాయము నిపుడు ఎల్. ఐ. ఎం. లకు నిరాకరించుట వలన, గ్రామములయందలి ప్రజలకు, అందు ముఖ్యముగ పేదలకు క్వైనామందు లభించుట అసంభవమగును. ఈ యుత్తరువు క్వైనా కంట్రోలు విధానముయొక్క ప్రధాన లక్ష్యమునే భంగపరచుచున్నది. వ్యాధిపీడితులగు పేద ప్రజలయెడల ఎంతకంటె నిర్దాక్షిణ్యమును, క్రూరమును అగు చర్య యుండదు. అందుచే అర్థరహితమగు ఈ యుత్తరవును అధికారవర్గమువారు వెంటనే రద్దుచేసి, ఎల్. ఎం.పి. లకు వలెనే ఎల్. ఐ. ఎం. లకు గూడ క్వైనా మందును కంట్రోలుధరలకు లభింపజేసెదరని నమ్మెదము.

క్వినైను సప్లయి

మదరాసు, అక్టోబరు 6:—

క్వినైను సప్లయి కంట్రోలు పద్ధతుల ద్వారా జరుగుచున్నందున, కొందరు యల్. ఐ. యం. వైద్యులకు లభించుట లేదని పిర్యాదులు రాగా, యీ విషయము అధికారవర్గములందు విచారించగ యిట్లు తెలిసెను. ఇదివరకు కన్న యిపుడు క్వినైను సరకు రాష్ట్రములో సమృద్ధిగా నుంది. జిల్లా సర్జనుల శిఫార్సులపై, అదివరకువాడుకను బట్టి ఆస్పత్రులకు, స్థానిక సంస్థలక్రింద నున్న ఆయుర్వేద వైద్యశాలలు, ప్రైవేటు రిజిస్టర్డు మెడికలు ప్రాక్టిషనర్లకు గూడ అందజేయబడుచున్నది. కాని మితంగా మాత్రములభించును. ఇది వరకు మలేరియాగల ప్రాంతాలందు పోస్టాఫీసులలోనే లభించేది. ఇపుడు అన్ని పోస్టాఫీసులలో విక్రయించునట్లు అధికారులు ఏర్పాటుచేసిరి. పోస్టాఫీసులే గాక కొందరు లైసెన్సుపొందిన విక్రేతలు గూడ గలరు. ఎల్. ఐ. ఎం. వైద్యులు రిజిస్టర్డు వైద్యులు కానందున వారు క్వినైను కొనియుంచుట కనుమతించబడలేదనియు, వారివద్ద చికిత్స పొందువారు స్వయంగా పోస్టాఫీసుకెళ్లి కొనుకోవచ్చునియు తెలియుచున్నది. ప్రతిజిల్లా సర్జనువద్దను 30 పౌనుల క్వినైను రిజర్వులో ఉంచబడినది. ఒకేసారి ప్రైవేటు వ్యక్తులు 100 గ్రెయినులవరకు కొనుకోవచ్చును.

నామాటలు నిస్పృహవల్ల చెప్పేమాటలు కావు

విమర్శలకు రాజగోపాలాచారి గారి సమాధానం

మద్రాసు, అక్టోబరు 5:—

శ్రీ సి. రాజగోపాలాచారిగారిక్రింద ప్రకటనను గావిస్తున్నారు:—

విదేశులైన భారతీయులు నినదాలు చెయ్యటం కట్టిపెట్టి క్రిప్సు ప్రతిపాదనల నిమిత్తం ఆందోళనం చేపడియ్యమని నేను గావించిన విన్నపం నిస్పృహవచ్చి చేశానని కొందరు విమర్శించారు. యుద్ధకాలంలో అధికారంలో వున్నవాళ్ళు ఏంచేసినా అడ్డు చెప్పకుండా ఉండేందుకు గాను తానిస్పృహ అనే పదం అమలులోకి వచ్చింది. తనకుగల బలాన్ని సంశయించుటమే నిస్పృహఅంటాం అంగబలాన్ని ఉపయోగించని పోరాటంలో ప్రత్యర్థికి తగిన అవకాశం ఇవ్వకుండానే నైతికశక్తుల కతడు లొంగేవాడు కాడని అనటమే స్పష్టమైన పూర్ణమైన నిస్పృహ అవుతుంది. ముందుగానే శత్రువును శరణు వేడటంకూడా నిస్పృహే అని ఖండిద్దాం ఒకసారి అనుభవంఅయ్యాక కూడా సత్యాన్ని గమనించక ఏవో అల్లాంటి పాతవాడుక పదాలను పట్టి పల్లాడుస్తూ కూర్చుంటే ప్రయోజనంలేదు. స్వాతంత్ర్య పోరాటం ఒక ముహూర్తాన్న ప్రారంభించామంటే విజయాన్ని చేకొనేదాకా ఆపేదికాదు. అయితే అందుకు అవలంబించిన మార్గాల్లో నుంచి చెడ్డలుండవచ్చు. ఒక మార్గమే యుక్తిని దరిచేస్తుందని పిచ్చినమ్మకంతో వాన్నే శిరోధార్యంగా పేదప్రమాణంగా అనుసరిస్తే అసలు ప్రయోజనానికే ముప్పు వస్తుంది.

ఒకనాడు ప్రజాప్రభుత్వాలు వెలయించిన రాష్ట్రాల్లో స్థితి క్షుణకుణానికి ఎల్లా మారిందో మారుకొస్తోందో కళ్లున్న వాళ్లు తా చూడగలరు. ఇప్పుడా రాష్ట్రాల్లో గవర్నర్ల నిరంకుశత్వం క్రింద పరిపాలన జరుగుతుంది. ఇతర గవర్నర్లనుచూసి మంత్రివర్గాన్నన్నోట్ల ఆ మంత్రులను తమచేతుల్లో బొమ్మల్లా ఆడించాలని ఆ గవర్నర్లకు కూడా ముచ్చటగా వుంటుంది క్రిప్సు ప్రతిపాదన లంగీకరించమని నే నెందుకంత ప్రాకులాడుతున్నాను? నేను చెప్పేదాకా చెడుగా తోచవచ్చు. 1942 ఏప్రిల్‌లో బ్రిటిషు ప్రభుత్వం తాము ప్రకటించిందే తమలు జరుపుతామని పదేపదే ప్రమాణం చేశారు. క్రొత్త క్రొత్త వాదాలు పైకి తెచ్చుటానికి ప్రత్యర్థికి అవకాశం ఇవ్వటం అపసవ్యమైనమార్గం. 1942 లో ఇప్పటికంటె యుద్ధాన్ని గూర్చి హెచ్చు ఆందోళన పడుతూన్నప్పుడు ప్రతిపాదనలు చేశారు. వెంటనే కేంద్రంలోను, రాష్ట్రాల్లోను, ప్రజాస్వయంపాలన పద్ధతిని పరిపాలనను వెంటనే పునర్నిర్మాణం చేస్తామన్నారు. ఆ ప్రతిపాదనలు వెనక్కు పోవచ్చు. కాని సత్యం మరుగుపడదుగా. వాయబారాలు భగ్నమైయుండవచ్చు. సత్యమైనవిషయం నిలచియేయుంటుంది. 1942లో సాధ్యమైనది 1943 లో అసాధ్యంకాదు. ఇప్పటికంటె యుద్ధంలో ఇప్పటి పరిస్థితి గూడా తొలగిపోయింది. ఆప్రతిపాదనలు బ్రిటిషుప్రభుత్వమే ముందుకు తెచ్చారు. అందువల్ల మనం వాటి స్వరూపాన్ని మారుస్తేతప్ప వాళ్లు ఆక్షేపణ చెప్పటానికి అవకాశంలేదు. భారతప్రజలెడ బ్రిటిషు ప్రభుత్వానికిగల సద్భావాల ఋజువుకు సోపానంగా ఆ ప్రతిపాదనలను చేశారు. సమయాన్నిబట్టి ఇక్కట్టునుంచి బయటపడటానికి మనకెల్లా గోబుట్టలు చేసుకోవటానికి వారా ప్రతిపాదనలు చెయ్యలేదు.

ప్రత్యర్థులు తప్పించుకు పోవాలనుకుంటే కప్పకుణం పరిక్షకు నిలవగల ఆక్షేపణ నేమీ చెప్పలేరనేమాట నిస్సంశయం అందుకే స్వరూపంలోనూ సారాంశంలోనూ, పేరులోనూ కూడా క్రిప్సు ప్రతిపాదనలే మనంకోరుదామని నేను దెవిచిల్లు కట్టుకుపోరటం ప్రారంభించింది. క్రొత్త ప్రతిపాదనలు, వాటికి సమానమైనవైనా ఇంత అనుకూల్యాన్ని సంపాదించలేవు.

ఆక్షేపణలు

రాష్ట్రాలు, సంస్థానాలు ఇష్టాయిష్టాలనుబట్టి కేంద్రంలో చేరటమో చేరకపోవటంలోనో వున్న నిబంధనలకు తీవ్రమైన అసమ్మతి చూపబడింది. చివరకూ ఆమోదించటానికి ఇది కూడా కాంగ్రెసుకు ఆటంకం కాలేదు. సంస్థానాలకు నామకః సార్వభౌమత్వం కేంద్రంలో చేరకపోవటానికి వుండే అభ్యంతరమూ, క్రిప్సు ప్రతిపాదనలకే క్రొత్తకాదు. ఇక ఏప్రాంతపు ప్రజలుగాని కేంద్రంలో చేరటానికి అధికసంఖ్యాకులుగ అభ్యంతరం పెడితే ప్రత్యేకంగా ఉండిపోవటానికి దరహంమీద కాంగ్రెసు ఆక్షేపించలేదు.

భగ్నమైన కారణం

రాష్ట్రాలికప్రభుత్వాలలో గవర్నరు జనరల్‌కు ఉండే వీటో అధికారం విషయంపైనే క్రిప్సు రాయబారం భగ్నమైంది. తక్షణ విధానం, సైనిక వ్యవహారాల సందర్భంలోనూ, ప్రధాన విషయాల్లోనూ, పదపడి వివరాలలోను గూడా ఉభయులకూ సమ్మతమైంది. గవర్నరు జనరల్ తనవీటో అతిశయింప జెయ్యటం తప్ప. బ్రిటిషు ప్రభుత్వం తొందరపడి తమ రాయబారిని వెనక్కు పిలువనంపారని నా అభిప్రాయం. ఇంకొంచెం వ్యవధి ఇచ్చి కొంచెంబుద్ధి ఉపయోగిస్తే అంతా సవ్యంగా పరిష్కారమై పోయేదే!

పాతవల్లా పైకితవ్వుకొని రాయబారం భగ్నమైనాటానికి తప్పెవరిది అని ఆడిపోసుకుంటూ కూర్చుంటే ప్రయోజనంలేదు. 1937 లో రాష్ట్రాల్లో గవర్నర్లవీటో బట్టలోనే ఉంచెయ్యటానికి వీలైంది. 1942 లో పరిస్థితులు 1937 కు భిన్నంగావచ్చు. కేంద్రప్రభుత్వ వ్యవహారాలకు రాష్ట్ర వ్యవహారాలకు వ్యత్యాసం ఉండవచ్చు. 1942 లో యుద్ధపరిస్థితులు అందోళన కరంగా ఉండేయి. ఇప్పుడో అల్లాంటి బాధలేదు. దేశంలో పరిస్థితులుచూస్తే నిరంకుశమైన గవర్నరు జనరల్ పరిపాలన పనికిరాదని ప్రజాప్రభుత్వమే రావాలని మనకు బాగా తెలిసిపోయింది.

నామాటను భారతీయులు చెవినిపెడితే బ్రిటిషువాళ్లచేత ఒప్పందం చేయించి దాని ప్రకారం ఆచరించటానికి మార్గాలన్వేషించటం కష్టంకాదు. క్రొత్త క్రైస్రాయి అట్టలో కెక్కను కాదనలేదు. ఈ ప్రతిపాదనలు నిజాయితీలోగాని సహేతుకత్వంలోగాని నాకెట్టి సందేహమూ లేదు. క్రిప్సు రాయబారం మితవాద విధానం క్రింద పరిగణించడం మూఢత్వం అనాలి. లేదా వైముఖ్యం అనాలి. భారతదేశానికి క్షేమకరంగా స్వతంత్రాన్ని ఇచ్చామనే ప్రాథమ్యమైన ఆనందంపైనే అది ఆధారపడి వుంది. ప్రజలకు వీటినిడ ఏర్పడిన వైముఖ్యాన్ని తొలగించటానికి విజ్ఞులు ముందుకు రావాలి. ఇప్పుడుఊరికే ఏమీ చెయ్యకుండా చేతులు నలుపుకుంటూ కూర్చోటంవల్ల వెనకటి మాదిరిగా గాక వినాశకరమౌతుంది.

బ్రిటను కుస్మట్సు ఆగమనం

యుద్ధవ్యూహముల చర్చలలో పాల్గొనెదరు

లండను, అక్టోబరు 5:—

జనరలు స్మట్సుగారు దక్షిణాఫ్రికానుండి విమానంలో బ్రిటనుకువచ్చారు. యుద్ధ విజయానికి సంబంధించేముఖ్యమైన వ్యూహాల చర్చలలో వీరు పాల్గొనెదరని ఎంచబడుచున్నది. వర్సెయిల్సు సంధి నిబంధనల వలన కలిగిన పొరపాటులు మళ్లి జరుగకూడదనే జనరలు స్మట్సుగారు అభిప్రాయపడుచున్నారు. ప్రపంచజాతులన్నీ సౌభ్రాతృత్వభావంతో మనవలెనని కూడా వీరి ప్రధాన ఆశయమై యున్నది.

ఈవారాల బ్రిటనుకువచ్చిన జనరలుస్మట్సుగారు కాలం వృథాపుచ్చక సెంటనేపర్చిలు ప్రధానిని దర్శించిరి. వారితో సెం. 10 డౌనింగుస్ట్రీటులో అల్పాహారం పుచ్చుకొనిరి. లండనులో అధినివేశ ప్రధానుల సమావేశపు ఏర్పాట్లనుగూర్చి స్మట్సుసేనాని చర్చించును.

ఆహారసమస్యా సభ

ఢిల్లీ, అక్టోబరు 5:—

వివిధరాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల ఆహార సమస్యాసభ ఢిల్లీలో అక్టోబరు 13 నుండి 16 వరకు జరుగును.

తొలిరోజున సర్ జె. పి. శ్రీవాస్తవగారి ప్రారంభోపన్యాసానంతరం, రాష్ట్ర ప్రతినిధులు ప్రకటనలు జరుగును. రెండోరోజున 1944 జేసికుప్లానుగురించి, సరకు సంపాదించి, ధరలు నిర్ణయించి, రేషనింగు చేయుట గూర్చిన సమస్యలు చర్చింపబడును. ఆహారసమస్యా విచారణసంఘంవారి వేదికపై ప్రతినిధుల అభిప్రాయాలు మూడోరోజు తెలుసుకొనబడును. చక్కెర కంట్రోలరు 1944 పంపక విధానం గురించి తెలుపును. దానిపై చర్చ జరుగును. 16 వ తేదీన కేంద్రప్రభుత్వంవారు తమ నిర్ణయములు ప్రకటింతురు.

మదరాసు ప్రభుత్వం తరపున ఆర్డ్వైజరు రామమూర్తిగారు సభకు హాజరగుదురు.

భూమి అమ్మకము

పూనా తాలూకా గుంటూరు తాలూకా కాజావరం శివారు దాసరిపాలెంలోని డి. నెం బరు 102 యు॥ 13-6 సెంట్లు న్నూ, డి. నెం. 101 లోని యు॥5-8 సెంట్లున్నూ (ఇందులో యు॥ 4-00 చెరువుక్రింద మాగానీభూమి) డి. నెం. 102 (a) లో యు॥ 1-67 సెంట్లున్నూ డి. నెం. 511/2 రులో యు॥ 0-86 సెంట్లున్నూ కలసి మొత్తము ఒక్క చేప్లాటుగావున్న యు॥20-67 సెంట్లు భూమిని ది 31-10-1948 లోగా అమ్మదలచుకున్నాము గనుక కొనదలచువారు క్రింది అడ్రసుకు వ్రాయగోరెదము. భూమి చిలకలూరుపేట రోడ్డుకు సమీపములో 241 మైలు రాయివద్ద వున్నది. వేరుశనగ, పుగాకు, మిర్చి పైరులకు శ్రేష్ఠమైభూమి. ఖరీదు రు. 16000-0-0.

చల్లా వీరారెడ్డి,
C/o కె. బసివిరెడ్డిగారు, వకీలు, గుంటూరు

హెచ్చరిక

నాదత్తత తండ్రి గుండా సుబ్బరాయుడుగారి పేరుతో ది 1-10-43 తేదీ ఆంధ్రపత్రికలో ప్రచురింపబడిన సంగతులు ఆయన స్వబుద్ధినవ్రాయించినవి కావు. ఆయన మనోస్థితిని గురించి నేను ది 24-9-43 తేదీ పత్రికలో ప్రకటనచేయించిన సంగతులు అన్నియూ వాస్తవములు. అవమానపరచవలెనని, ఆస్తిని కాజేయవలెనని, వుద్దేశ్యము నా కెన్నడూలేదు. కాని, ధర్మము అనే మిషతో సుబ్బరామయ్యగారి స్వలాభనిమిత్తం కల్పింపబడిన విధానమంతయు పూర్తిగా మార్పుచెందవలసియున్నది. మా నాన్నగారు తన స్వయం వ్యక్తిని యెట్టి వ్యవహారముగాని వ్యాపారముగానిజరిగించుచుండుటలేదు. నేను ప్రకటించిన సంగతులు Defamatory కావు. నాపైన వృథా చర్యలు జరుపువారు తాము నష్టపడుటయేగాక, నాకు గలిగే యావత్తునష్టముకున్నూ, నేను జరుపబోవు ప్రతి చర్యలకున్నూ, బాధ్యులైయుందురు.

గుండా కృష్ణమూర్తి,
బెజవాడ, 4-10-1948.

పండిత నారాయణదాసులవారి
ఆయుర్వేద నిలయము
అన్ని ఆయుర్వేదౌషధములు దొరకును
అభివృద్ధులకు ఇవ్వబడును
బెజవాడ.

గడియారములలో
'రాజు'



సెత్ తామస్
(రెగ్యులేటరు)
12" తెల్లనిడయలు,
రోమన్ అంకెలు, వారాని కొకతూరి వైండింగు, నిడుపాటి పెండ్యులం, గంభీరమైన గంటల శబ్దము, పాలిష్ చేయబడిన దేవదారు కేసు.
వెల రూ. 150/-
పది సంవత్సరములు గ్యారంటీ.

జలాల్ & సన్సు
హెడ్డాఫీసు:
46-A, రతన్‌బజారు,
మద్రాసు.
బ్రాంచీలు:
మౌంటురోడ్డు, మద్రాసు.
అబిడ్‌రోడ్డు (హైదరాబాదు) డక్కన్

ప్రకటన

ప్రస్తుత కాలపరిస్థితుల ననుసరించి బంగారము, వెండి, పాదరసము, మొదలగు సరుకుల ధరలు విపరీతముగ పెరుగుటవలన 1943 సం॥ రం అక్టోబరు 1-వ తేదీనుండి కొన్ని ఔషధములకు ధరలు హెచ్చుచేయ బడినవి. ఈ సంగతి మా కాతాదారులు గమనించ కోరుచున్నాము.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము,
చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా.

ప్రకటన

గుంటూరు సీమ రైతు సంఘము
ఆంధ్రదేశ రైతు ప్రచారక దళమువారి కార్యక్రమము
ఒంగోలు తాలూకా.

ఈ నెల 6 తేది ఈదుమూడి, 7 తేదీ దుద్దుకూరు, 8 తేది రావినూతల, 9 తేది కుర్రవానిపాలెం, 10 తేది అద్దంకిలో రైతుసభలు - రైతు హరికథ - బుర్రకథ - నాటికలు - రైతునిధి వసూళ్లు.

రైతులంతా ఈ ఉద్యమంలో పాల్గొని మమ్ము ప్రోత్సహింప గోరుచున్నాను.

ఆలపాటి సూర్యనారాయణ,
ప్రచారకదళ నాయకుడు.

రెక్రూటుమెంటు

బెంగుళూరు, అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగు ఆఫీసరుగారు,
1. రాయల్ ఇండియన్ నేవీ, 2. ఇండియన్ ఆర్మీ
3. ఇండియన్ ఎయిర్‌ఫోర్సు
లలో రెక్రూటుమెంటుకు అభ్యర్థులను సందర్శించి, సెలెక్టు చేసుకొనుటకు ఈ దిగువ పట్టణములకు ఆయాతేదీలలో విచ్చేయుదురు.

చేరినప్పుడు మంచి జీతముతోపాటు, భోజనము, దుస్తులు, ఉనికి ఉచితముగా యివ్వబడును.

అభ్యర్థులు తమతమ విద్యా తదితర యోగ్యతాపత్రములతోసహా, ఆయా స్థలములలో ఇంటర్వ్యూలకు హాజరు కావలెను.

పట్టణాలు	సందర్శించు స్థలములు	తేదీలు
హిందూపురం	రెక్రూటింగు ఆఫీసు	అక్టోబరు 11, 12 ఉదయం
ధర్మవరం	పి.డబ్లియు.డి. ఇన్‌స్పెక్షన్ బంగళా	అక్టోబరు 12, మధ్యాహ్నం 13
కదిరి	,, ,, ,,	అక్టోబరు 14
ఓర్గాం	ఆర్. టి. ఎ. యూనియన్	అక్టోబరు 15, 16

నవయౌవనము
పురుషత్వపుష్టికి ఎ. పి. యాంకుతి శ్రేష్ఠమైనది. ఆరోగ్యవంతమైన పుంసత్వము నిచ్చి, క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చి ఎల్లరకును దాంపత్య జీవితమునందు ఆనందమును కలుగజేయును. వెల సీసా రు. 10/-
మదనమంజరీఫార్మసీ, 184, నైనాలాబజారు, మద్రాసు
బెజవాడ:-శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బందరు రోడ్డు.
కాకినాడ:-లక్ష్మీనారాయణ అండ్ కో.
రాజమండ్రి: ఈశ్వరదాసు అండ్ కో., మెయిన్ రోడ్డు.
పాలకొల్లు:-బాంబే ప్రేషియస్ కంపెనీ.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

సెలకు దాదాపు 24,000 వీశల పొట్టు తీయని శ్రేష్ఠమైన నువ్వులనూనెను, 1943 నవంబరు లగాయతు 1944 జనవరివరకు సామానులు సరఫరా చేయుటకు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే యున్న ప్రదేశములో వ్యాపారము చేయు వర్తకులవద్దనుంచి వరలు కోరబడుచున్నవి.

ఇతర వివరములకు యీదిగువ సంకేతము వారునకు వ్రాసి తెల్సుకొనవచ్చును.

పాయింటు మద్రాసు 5-10-43 } టి. స్టీఫెన్‌సన్,
చీఫ్‌కమర్షియల్ మేనేజరు.

బెంగాల్ నాగపూరు రైల్వే కంపెనీ, లిమిటెడ్.

(ఇంగ్లాండులో స్థాపితము)

వర్తకులకు స్టేషన్లవద్ద వాగనులు సప్లయిచేయుట.

యెవరివల్ల యేవిధంగా కంట్రోలుచేయబడుచున్నది.

ప్రస్తుత పరిస్థితులలో వాగన్ల పంపకము ఏర్పాటుల విషయమున వ్యాపారస్తుల సందేహాలను నివృత్తిచేయు నుద్దేశ్యముతో వారికి తెలియజేయునదేమనగా ప్రతిస్టేషను యొక్క ఎగుమతిసామర్థ్యముల ననుసరించియు వివిధ అధికారబృందములు అప్పుడప్పుడు విధించే నిబంధనలు, నియమముల ననుసరించియు, సాకల్యముగా పరిశీలించి ముందుగా డిస్ట్రిక్టు ట్రాన్సపోర్టేషన్ ఆఫీసర్లు అలాటు మెంటుచేయనిదే వాగన్లను సప్లయి చేసే అధికారం స్టేషనుమాస్టర్లకు లేదు.

యుద్ధపరిస్థితులలవ ఇతరరకాల ఎగుమతులు మితపరుపబడుటచేత యీ రైల్వేపై, యెక్కువ రవాణాలుచేసే బాధ్యత పడిందని ప్రజలు గ్రహించవలెను. అందు మూలాన, మిలిటరీ, సివిల్‌కు అవసరమైన ముఖ్యసరకుల ఎగుమతులు సక్రమంగా జరుగుటకు మాత్రమే వాగన్ల సప్లయి కంట్రోలు చేయవలసి వచ్చినది.

ఈవిధంగా, ముఖ్యమైన సరకుల ఎగుమతి దిగుమతులకు, అధిక్యమిచ్చుటకుగాను, ప్రాముఖ్యాన్ననుసరించి, సరకులలో ఐదు గ్రూపులుగయున్న ఒక ప్రయారిటీ లిస్టును యీ రైల్వేవారు తయారుచేసియున్నారు. ఆసమయంలో అమలులోనున్న నిబంధనల ననుసరించి లభ్యమైన వాగనులు యీ లిస్టువారీగా సప్లయి చేయబడును. ఈ లిస్టునకలు ఒకటి ప్రజలకు తెలియగలందులకు రైల్వే స్టేషన్లవద్ద నుండును.

స్టేషన్లవద్దచేయవలసిన మొదటిపని. ఇండెంటు -

సరకులను ఎగుమతిచేయగోరువారు వాగన్ల కొరకు దాఖలు చేసుకొన్న తమ దరఖాస్తులను, ఇండెంటు పుస్తకములో చేర్పించుకొనవలెను. సదరు పుస్తకము ప్రతి గూడ్సు బుకింగు స్టేషనులో ఉండును. ఒక్కొక దరఖాస్తునకు ఒక్కొక పేజీ వుపయోగించబడును. ఆ పేజీలకు మెషినుతో వరుస నెంబర్లు వేయబడియుండును. ప్రతి పద్దుకు ఒక రశీదు యివ్వబడును.

వరుస నెంబరు వారీగా యీ దరఖాస్తులు ఒక రిజిష్టరునందు క్లుప్తంగా వ్రాయబడియుండును. అవి ప్రజలు పరిశీలించుకొనుటకు లభించును.

యేకస్టైనరుయొక్క దరఖాస్తు అయినను తిరస్కరింపబడినచో, అతడు స్టేషను మాస్టరు తెలిపిన సంజాయిషీకి తృప్తిపడని యెడల, అందుకు సంబంధించిన డిస్ట్రిక్టు ట్రాన్సపోర్టేషన్ ఆఫీసరుగారికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

అలాటుమెంటు (డిస్ట్రిక్టు అండ్ కంట్రోలు) ఆఫీసులవల్ల

ప్రతిరోజు ఇండెంటులు రావటంతోటే స్టేషనుమాస్టరు తన కవసరమైన వాటి జాబితాను టి. 570 ఫారంలో వ్రాసి డిస్ట్రిక్టు ట్రాన్సపోర్టేషన్ ఆఫీసరుగారికి దాఖలు చేసుకోవలెను. వారుదానిని జాగ్రత్తగా పరిశీలించి వాగన్లు అలాటు చేయుదురు. అలాటు మెంటులను కంట్రోలు టెలిఫోనుద్వారా స్టేషన్‌మాస్టరుకు తెలుపబడును. మరియు స్టేషనుమాస్టరునకు వాపసు చేయబడే సదరు ఫారంయొక్క జెనరల్ ప్రక్కను టెలిఫోనులో చెప్పినదానిని దృష్టపర్చుచు వ్రాసి పంపబడును.

స్టేషనుమాస్టర్లు ఈ అలాటు మెంటులను బట్టి వాగనులు సప్లయిచేయు చున్నారని తెలుసుకుంటానికి, తనిఖీచేయు ఉద్యోగులు అప్పుడప్పుడు పరీక్షించు చుందురు.

వర్తకులకు తెలియగలందులకుగాను, దరఖాస్తు రిజిస్టరులో నుంచి వర్తకుల పేర్లను, వారి అవసరాలను, ఆ క్రిందటి వారంలో వారికి సప్లయిచేసిన వాగనులు సంఖ్య, మొదలైనవి ఒక కాగితంలో వ్రాసి, సదరు కాగితము ప్రతి సోమవారము ఉదయం గూడ్సు షెడ్డులో కట్టబడును.

హెడ్డాఫీసువల్ల కంట్రోలు.

డిస్ట్రిక్టు ట్రాన్సపోర్టేషను ఆఫీసువారు ఇండెంట్లు, అలాటుమెంట్లు, ఎగుమతి వైరాల స్టేటుమెంటు, క్లుప్తముగా వ్రాసి హెడ్డాఫీసుకు పంపుదురు. హెడ్డాఫీసునందు వాటిని బాగుగా పరిశీలించి, అందులో యేదైన అక్రమ మున్నచో తగినం చర్యతీసుకొందురు.

కొన్నిరకాల సరకులకు మాత్రము ఎగుమతులు మితపరుపబడినప్పుడు యితర గ్రూపుల సరకులను రవాణా చేయుటకు వాగనుల దరఖాస్తులను ట్రాన్సపోర్టేషను మాసేజరుగారికి పంపుకొనవలెను. వారు ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి ఏసరకుల ఎగుమతికైన అభ్యంతరమున్నదో ఆ సరకుల యెగుమతికి ట్రాన్స్‌పోర్టేషను మేనేజరుగారిచే, ప్రత్యేక ఆర్డర్లు జారీ చేయబడినన తప్ప వాగన్లు సప్లయి చేయబడవు.

అవసరమైనచో, కలకత్తా, రైల్వే పైయారిటీల రీజియనల్ కంట్రోలరుగారితో సంప్రదింతురు.

కాబట్టి, పై అధికారులయొక్క యెడ తెగని అజమాయిషీలకల్ల వాగన్లు సప్లయి చేయుటలో స్టేషనుమాస్టరునకు యెట్టి అధికారము లేదని తెల్లమగుచున్నది.

బూగ్గు

బొగ్గువాగన్ల పంపకము, కలకత్తా, కోలీడిస్ట్రిబ్యూషను కంట్రోలరు వారిక్రింద నుండు అర్గనైజేషను వారిచే నిర్వహింపబడుచున్నది.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకముల 25 కథల పుస్తకములు ఇందును పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

వెలవని గ్యారంటీరంగునూలు

యే నెంబరుకైనా మాకు వ్రాయుడు

ఏ. ఆర్. పి. సారథి,

రాంనాడ్‌రోడు - - - మధుర.

రక్త—దోషాంతక

రక్తశుద్ధికి, చర్మవ్యాధులకు, జీర్ణించిన మేహము, గనేరియావ్యాధులకు అమోఘంగా పనిచేస్తుంది.

6 ఔ॥ ప్యాకెట్టు రూ. 1—4—0

16 ఔ॥ ,, ,, 3—0—0

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD.

డెక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్

సుల్తాన్‌బజారు, హైదరాబాదు (డక్కన్).

బ్రాంచి: ముకరంజాహిరోడు, వరంగల్.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులవద్దనుండి)

తెనాలి

అక్టోబరు 2:—ఆంధ్రప్రభ సంపాదకులు శ్రీ వార్ల వెంకటేశ్వరరావుగారు తెనాలికి వచ్చిన సందర్భంలో తెనాలిలో కవిరాజుగారి నూతనాశ్రమంలో వారి గౌరవార్థమై శ్రీ గోపీచంద్‌గారు అల్పాహారవిందు గావించిరి.

చిత్తూరు

అక్టోబరు 4:—ఇచ్చట జిల్లాకలెక్టరుగా నుండిన శ్రీ అరుణాచలం ఐ. సి. ఎస్. గారు అనంతపురంజిల్లాకు మార్చబడినందున వీరి స్థానమునకు పెస్టులెక్ ఐ. సి. ఎస్. గారు నియమింపబడిరి. వీరు నిన్నటిదినము చార్జి పుచ్చుకొనిరి.

పుల్లంపేట

అక్టోబరు 2:—మొన్న సాయంత్రం పుల్లంపేట యువజనసంఘ ప్రథమసమావేశం శ్రీ యం. వి. సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతన జరిగెను. శ్రీ పుక్కడాల వెంకట్రామయ్యగారు అధ్యక్షుడుగను, శ్రీ బుధారపు మునిశెట్టిగారు కార్యదర్శిగను యెన్నుకొనబడిరి.

ఏలూరు

అక్టోబరు 2:—స్థానిక కాస్మాపాలిటన్ క్లబ్బువారి యాజమాన్యమున, నేటి సాయంకాలము క్లబ్బుభవనమందు విజయనగరం నాస్తవ్యులైన శ్రీ అయ్యగారి సోమేశ్వరరావుగారిచే వీణ కచేరీ గావింపబడెను.

మద్రాసు వాస్తవ్యురాలైన చిరంజీవి కల్పకం కుమారి నిన్నను మొన్నను ఏలూరు గాన్ హాలునందు నృత్య ప్రదర్శనము లొనరించెను.

వెద్దాపురము

అక్టోబరు 3:— నిన్న సాయంకాలము స్థానిక మ్యునిసిపల్ కమీషనరు శ్రీ సుందరరాజులు నాయుడుగారు ట్రాన్సఫరు అయిన సందర్భమున వారికి పిడ్కిలి ఇచ్చుటకు వారి స్థానానికి వచ్చిన ఏకాంబరంగారికి ఆహ్వానమిచ్చుటకు, మ్యునిసిపల్ గరల్‌స్కూలులో మ్యునిసిపలు ఎంప్లాయీస్ సంఘమువారు టీ పార్టీ ఇచ్చిరి.

పాలకొల్లు

అక్టోబరు 3:—పాలకొల్లు మునిసిపాలిటీ కమీషనరగు శ్రీ బి. సూర్యనారాయణరావుగారు సెలవుపెట్టినందున వారిస్థానే ప్రస్తుతం మునిసిపల్ ఆఫీసు మేనేజరుగా నుయిన శ్రీ తమ్మనీడి సత్యనారాయణగారిని కమీషనరుగా యుండునట్లు గవర్నమెంటువారు తాత్కాలిక యేర్పాటు చేయుచున్నారు. శ్రీ సూర్యనారాయణరావుగారు నిన్న మధ్యాహ్నము శ్రీ సత్యనారాయణగారికి ఛార్జీ ఒప్పగించిరి.

బందరు

బందరు, అక్టోబరు 3:—

మచిలీపట్టణ జర్నలిస్టు సంఘమువారి ఆత్యవసరసభ ఈరోజు ఉదయము హిందూ ప్రెస్సు భవనములో శ్రీ నుద్దూరి శేషాచలంగారి అధ్యక్షతను సమావేశమై "మాడరన్ రివ్యూ" "ప్రభాసి" జర్నల్సుకు సంపాదకులైన బాబూ రామానందచటర్జీగారి మరణమునకు విచారము తెల్పుచు, వారి మరణము వల్ల దేశములోని జర్నలిజమునకే గాక, దేశముయొక్క భాగ్యోన్నతికి తీరని నష్టము సంభవించినదని తీర్మానించిరి.

అనకాపలి

సెప్టెంబరు 30:—జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. కోసఫ్‌రెడ్డిగారి యాధిపత్యాన్ని, యుద్ధనిధి సహాయార్థమై, స్థానిక పాఠశాలల జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. విశ్వనాథరావు, గత రాత్రి గౌరీశంకర హాలులో భరతనాట్య ప్రదర్శన మొనర్చగా, దీనికి ప్రదర్శనమునకు రెండుజేల రూపాయలకు పైగా వసూలాయినయి.

అక్టోబరు 1 వ తేదీ యిదివరకు మునిసిపాలిటీకి కమీషనరుగానుండిన శ్రీ వెంపటి బ్రహ్మయ్య శాస్త్రిగారు కాలధర్మము నొంది నప్పటినుండియు మానేజరుగానున్న శ్రీ కోటిపల్లి భగవత్ప్రసాదరావుగారు అక్టింగ్ కమీషనరుగా పనిచేయుచున్నారు. ప్రభుత్వమువారిచే కమీషనరుగా నియమింపబడిన శ్రీ జె. మోహనరావుగారు విచ్చేసి అక్టింగ్ కమీషనరుగారినుండి చార్జి వప్పగించుకొనిరి.

చిత్తూరులో అన్నదాన సమాజస్థాపనం

చిత్తూరు, అక్టోబరు 4:—

శ్రీ టి. కె. డి. కీర్తిరాఘవాచార్యులు, శ్రీ పాలకల రామచంద్రారెడ్డిగారు మున్నగు చిత్తూరు ప్రముఖులు కొందరు కలసి మహాత్ముని జన్మదిన మగు మొన్నటి రోజున చిత్తూరులో అన్నదానసమాజమును, స్థానికి యాశ్రమము పెక్కండ్రు నిరుపేదలకు నన్నదానము చేసిరి. ఈ అన్నదానము ప్రతివారమున గొనసాగినము జరుగునాన తెలియుచున్నది.

చిత్తూరు జీవకారుణ్య అన్నదాన సమాజమువారు స్వర్గీయ శ్రీ రామలింగస్వాముల వారి జయంత్యుత్సవమును 1 నుంచి 8 వ తేదివరకు జరిపిరి.

కర్నూలు జిల్లాలో క్షామ బాధితులకు వస్త్రదానం

రెడ్‌క్రాసు ఉపసంఘంవారి రిపోర్టు

కర్నూలు, అక్టోబరు 2:—

కర్నూలుజిల్లా రెడ్‌క్రాస్ సంఘమువారు రాయలసీమ క్షామనివారణ నిధికి ప్రోనుచేసిన ధనమును నిన్నటిదినం కరివేపాకుల కరువుక్యాంపులలో పనిచేయు ఆడ కూలీలకు చీరల రూపముగా పంచిపెట్టిరి. సుమారు 1000 చీరలు వీరస్త్రీలకు పంచిపెట్టబడెను. జిల్లా కలెక్టరుగారి భార్య శ్రీమతి శేషాద్రిపతి చీరలను పంచిపెట్టిరి. జిల్లా కలెక్టరు శ్రీ యం. శేషాద్రిగారు సభా సమావేశమునకు అధ్యక్షత వహించిరి.

రెడ్‌క్రాసు క్షామనివారణ ఉపసంఘ కార్యదర్శియగు డాక్టరు జానుగారు కమిటీ చేసినపనిని వివరించుచు జిల్లానుండి సుమారు రూ 8000/- ప్రోనుచేయబడినదనియు, భారతక్షామనివారణ పనినుండి రూ11,000/- జిల్లా కలెక్టరుగారు మంజూరు చేసినట్లును, తెలుపుచు యింకను రూ 18,000/- కలెక్టరు స్వాధీనములో నున్నదనియు, త్వరలో యీ పైకమును యింకా వసూలు కాబోయే పైకమునుకూడ చీరలు కొని స్త్రీలకు పంచిపెట్టబడునని రి.

జిల్లాకలెక్టరుగారు శ్రీమతి రాజం శివరామకృష్ణన్ సతి యీపనికి పూనుకొనినందులకు ఆమెను శ్లాఘించిరి. రెడ్‌క్రాస్ క్షామనివారణ ఉపసంఘ అధ్యక్షురాలను శ్రీమతి రాజం శివరామకృష్ణన్ సతి కలెక్టరుగారికిని, వీరికి సహాయము చేసిన దాతలకును వందనములు సమర్పించిరి.

కర్నూలు కమ్యూనిస్టు నాయకులకు జామీను

కర్నూలు, అక్టోబరు 3:—

గత ఆగస్టునెల 23 వ తేదీ కర్నూలు కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజరుగానుండిన వి. రామయ్యగారును, కిసానుసభకు చెందిన వి. సోమశేఖరరావుగారును, కోయిలకుంట్ల మైనుసబ్ తాలూకాలో జరుగు పొగాకు ఫ్యాక్టరీలలో పనిచేయు కూలీలను పనిలోకి వెళ్లకూడదనిరను నేరముపై దేశరక్షణ నిబంధనలు 38, 5 (ఎ) మరియు 34, 6, 34) సెక్షన్లకింద ఛార్జీచేయబడిన కేసు ప్రస్తుతం కర్నూలు అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుకోర్టులో విచారణ జరుగుచున్నది.

నిన్నటిదినం పై యిరువురు తరపున కర్నూలు న్యాయవాది శ్రీ జి. కే. శ్రీగిరిరావుగారు, కర్నూలు సెషన్సు జడ్జీయగు ఆర్. శివరామకృష్ణన్, ఐ. సి. యస్ గారియెదుట జామీనుపిటిషన్ దాఖలు చేయుచు, పై యిరువురు ముద్దాయిలపై దేశరక్షణ నిబంధనలక్రింద ఛార్జిపెట్టి యుండి నందున, కేసు తీర్పు యిచ్చులోపల పై యిరువురు కూలీలను సమ్మెచేయమని ప్రేరేపరని చెప్పినందున 200 రూపాయల జామీను చెరొకరికి యిరువురు యిచ్చినచో బెయిలుపై విడిచిపెట్టవచ్చునని జడ్జీగారు తీర్పు చేసిరి.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

నిభయసింధూరము

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

బైనిన్ అమారా సేవించుటకు ముందు, తరువాత

నీరు అలసినారా? నీరసముగా నున్నారా? నరములు బలహీనతకలదా? ఉత్సాహముడిగినదా? జబ్బు అనంతరము శక్తి, సామర్థ్యములు క్షీణించినవా? అట్లు అయినచో మీకు శక్తి, చేకూరుటకు బైనిన్ అమారా సేవింపుడు, దానికిమించినది లేదు.

తయారుచేయువారు:

అలెన్ అండ్ హాన్‌బరీస్ లిమిటెడ్.

(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు కాబడినది.)

క్లయివ్ బిల్డింగ్సు, కలకత్తా.

BYNIN AMARA

నీరసమునకు, బైనిన్ అమారా

BAG.1.80

ఈ రేషనింగు రోజులలో మీకు అధికపుష్టి నిచ్చుటకు

కామధేను వనస్పతి

ఇదిగో వచ్చినది



మెట్టూరు కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషను లిమిటెడ్.

మెట్టూరు డాం, సేలంజిల్లా, దక్షిణఇండియా వారి ప్రశస్తమైన ఆహారోత్పత్తి.

మానేజింగు ఏజెంట్లు:

శేషశాయి బ్రదర్సు, లిమిటెడ్.,

తిరుచునాపల్లి.

మద్రాసు ఆఫీసు:

120, ఆర్మీనియన్ వీధి,

మద్రాసు.



వనితలు జలక్రీడలాడుటను

సూచించు మొగలాయి చిత్రము

టాంకో సేల్స్ డిపార్టుమెంటు

మద్రాసు - సింధ్రబాదు.

పూర్వము మొగలాయి దర్బారులలోని వనితలు మండు వేసవిలో తమ సొగసును కాపాడుకొనుటకు నిర్మితమైన ప్రత్యేక కొలనులందలి సుగంధ పరిమళితమగు చల్లని నీటిలో జలక్రీడలాడి హాయిని పొందెడువారు.

ఈ రోజులలో అట్టి హాయినే, అట్టి మలయసుగంధ సువాసనలనే, హమామ్ సబ్బుతో స్నాన మాచరించిన, మీరు పొందగలరు.

హ మా మ్

మీ స్నానమునకు యోగ్యమైన గొప్ప సబ్బు.

ది టాటా ఆయిల్ మిల్సు కంపనీ, లిమిటెడ్., తాతాపురం - బొంబాయి.

T. S 4175

సులభమార్గము దగ్గు, ఆయాసము నివారించుకొనుటకు

కాశ్మీర్ ఒకటే



అన్నిచోట్ల దొరకును.

క్షీరసముద్రం ఫార్మసీ, రాజమండ్రి.

కామాగ్నిరసాయనం

మూత్రముతో పోయెడి శుక్లము నిలిపి పనుసబడిన శీర్యము గట్టిపరచి రక్తశుద్ధి, కండపుష్టి, నరములకు, వీర్యవృద్ధి, రతిసామర్థ్యము కలిగించును. సీసా 1-కి రు 3/- పోస్టీఖర్చు. టి. ఆర్. మెడికల్ హాల్, [illegible] తూర్పు॥

గుల్లుం మార్కు

అహ్మదాంజనము

బాధపడుచున్న మానవకోటికి అమూల్యదాయకమైనది

అహ్మదాంజన్ డిపో, బెంగుళూరు సిటి.

పేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదభూషణ, పీటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5 0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసితి.

వెస్ట్రన్ ఇండియా లైఫ్

స్థాపితము: 1913

దినదినాభివృద్ధి గాంచుచున్నది.

ఆస్థులు రు. **1,90,00,000** లకు మించినవి

అమలులో నున్న పాలసీలు రు. **5,85,00,000** లకు మించినవి

ప్రస్తుతపు గడ్డుదినాలలో, జీవితపాలసీ చాలా అవసరమైనది. ఎందుకనగా, అది మార్పులు జరుగుచున్న ఈ ప్రపంచములోని అవాంతరాలన్నిటినుండి రక్షణ యిస్తుంది.

ధారాళమైన పాలసీ, ఏజన్సీమరతులు.

వెస్ట్రన్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్, సతారా.

Western India

గర్భాశయవ్యాధులకు

పోదాల

పేరుపొందినరసాయనము

ఏజంట్లు

తడవర్తివెంకటరత్నం బ్రదర్స్, భీమవరం.

మదరాసు జిల్లా ఆంధ్రమహాసభ

శ్రీ తిట్టా రఘువాచార్యులుగారి రిట్లు వ్రాయుచున్నారు:—

ఈ నెల ఆఖరువారములో బళ్లారిలో జరుగనున్న ఆంధ్రమహాసభకు యీ పట్టణము నుంచి, స్థాయిసంఘసభ్యులను, ప్రతినిధులను యెన్నుకొని పంపవలసియున్నది. అందుకు 18 సం॥ దాటిన ప్రతిఆంధ్రుడు, ఆంధ్రమహాసభలో ప్రాథమికసభ్యుడుగ చేరవలెను. ప్రాథమిక సభ్యత్వపుచందా సం॥నకు 0-1-0 మాత్రమే. ప్రాథమిక సభ్యులుగ చేరినవారి నుండియే పైయెన్నికలు జరుగును. ప్రాథమిక సభ్యులుగచేరు గడువు, 9-10-48 శనివారం సాయంకాలంవరకు మాత్రమే. సభ్యత్వఫారములు, 112, ఆదియప్పనాయుని వీధిలో నావద్దనుండి గాని, ఆంధ్రపత్రికా కార్యాలయమునుండిగాని పొందవచ్చును. సభ్యత్వఫారములను పూర్తిచేసిన వారు 10-10-48 ఉదయం 10 కొల్లలోగా, చందాతో సహా దిగువచిరునామాకు చేర్పవలెను. గడువుతర్వాత వచ్చుచేర్పు ఓటర్ల లిస్టులో చేర్పబడవు.

మద్రాసు నగరంనుంచి, బళ్లారి మహాసభకు 40 మంది ప్రతినిధులను, 4 గురు స్థాయీ సంఘ సభ్యులను, యెన్నుకొని పంపవలసియున్నది. ప్రతినిధులుగ బళ్లారికి పోదలచినవారు ఒక రూపాయ దుసుముతోను, స్థాయీ సంఘ సభ్యులుగ అభ్యర్థులుగ నుండదలచువారు, 2/- రెండు రూపాయల దరఖాస్తు రుసుముతోను, దరఖాస్తులను, 10-10-48 ఆదివారం ఉదయం 10 గం. కు వాటికుండా, దిగువ చిరునామాకు స్వయముగగాని, వార్తాహరునిద్వారాగాని, తప్పక అందజేయవలెను.

మరా:-ప్రతినిధులుగాను, స్థాయీ సంఘ సభ్యులుగాను, పంపుదరఖాస్తులు రుసుముతోరానిదే అంగీకరింపబడవు. వ్యవధి చాలా తక్కువగా యున్నదిగాన, ఆంధ్రమహాజనులెల్లరు త్వరపడవలెనని మనవి చేయుచున్నాను. ఎన్నికలు జరుగుపైచోటు, తర్వాత ప్రకటింపబడును.

ఆంధ్రమహిళల బొమ్మలకొలువు

శ్రీమతి ఇందిరాదేవిగారు ప్రారంభోత్సవంచేశారు

మదరాసు, అక్టోబరు 6:—

చెన్నపురి ఆంధ్రమహిళా సభవారి యాజమాన్యమున విజయదశమి మహోత్సవాలు నిన్న "పాప్‌గ్రోవ్" తోటలో ప్రారంభమయినవి. జొబ్బిలి రాజకుమారి శ్రీ శ్రీ ఇందిరాదేవిగారు బొమ్మలకొలువు, చిత్రకళా ప్రదర్శనం, పూలులేసు, పూజ, అల్లికల పరిశ్రమల ప్రదర్శనాన్ని ప్రారంభించారు. పెక్కుమంది పిల్లలు, స్త్రీలు, పురుషులు వేడుకలు చూడ్డానికి వచ్చారు. అతిథులకు చందన పుష్పాదులు ఇచ్చారు.

ప్రదర్శనానంతరం జరిగిన నృత్య, గీత, వాద్య ప్రదర్శనానికిపూర్వం ప్రధానకార్యదర్శి శ్రీమతి దుర్గాబాయిగారు మాట్లాడుతూ పిల్లలుగూడా చిన్నతనంనుంచీ 'నాది' 'నాది' అనే మమకారం, స్వార్థంతో నెట్టిపోకుండా, పిల్లలంతాకలసి బొమ్మలకొలువు పెట్టుకొని 'మాది' 'మనది' అని చెప్పుకొని ఒక సమభావం ఇప్పటినుంచీ అలవరచటానికే ఈ ప్రదర్శనం ఏర్పాటు చేశామన్నారు.

హిందూస్థాన్ హమారా కృష్ణలీల, కందుక నృత్యం రతీమన్మథ నృత్యాలు జరిగినయ్. శ్రీ నుల్లపల్లి విశ్వేశ్వరమ్మగారు గానం చేశారు.

చెన్నపురి ఆంధ్రమహాసభ

పై సభవారు పరిషత్సంవత్సరాల పండుగ నిన్న సాయంత్రం వి. పి. హాలులో పక్కిబాయి నాటకాన్ని ప్రదర్శించారు. పక్కిబాయి పాత్రను శ్రీమతి కమలాదేవి భక్తిభావంతో నిర్వహించింది. జ్ఞానయోగశ్రీ ఎస్. గిరి, అత్త-శ్రీ ప్రసూగ నరసింహశాస్త్రి, పెద్దకొట్టి-ఎం. సత్యనారాయణరావు, శంభుశాస్త్రి, డా॥ సీతాపతి, కృష్ణుడు-శ్రీ కేశవులు, రాధ-రాజేశ్వరి, కాశీపతి-శ్రీ గోపాలరాయ శర్మగారలు యథాశక్తిని తమ తమ పాత్రలను నిర్వహించారు.

ముసోలీని పతనం

యెడల అసహ్యభావం అందరికీ ఇంతకుపూర్వం ఏర్పడెను.

ముసులోనీ అప్పుడు కడుపులో ఏర్పడిన వ్రణముచే బాధపడుచుండుటవల్ల పోంబా పార్టీనియాను తీసికొని పోబడెను. అచటినుండి అబ్రూజీపర్వత ప్రాంతములకు తీసికొని పోబడెను. అక్కడ జర్మను పైలటులు ఆకాశగాడుగులతో దిగి ముసులోనీని తీసికొనిపోయిరి. ఇప్పుడతడు జర్మనీలో ఉన్నాడని యూహించుచున్నారు.

ముసులోనీ తన తోబుట్టువు కొక ఉత్తరమును వ్రాసెను. తాను ఇకముందు క్రయిస్తవ మతానుసారం ఆశ్రమం స్వీకరించి భగవద్ధ్యానము చేసికోదలంచినట్లుగా ఈ ఉత్తరములో వ్రాసెను.

ఇటలీ ప్రభుత్వం యుద్ధవిరామ పత్రమును వ్రాసి యిచ్చినదనేవార్త తెలియగానే రోమునగరంలోని ప్రజలు అత్యుత్సాహ భరితులైరి.

యుద్ధవిరామపత్రం వ్రాయబడిన రోజున హిట్లరు హత్యగావింపబడెననే వదంతికూడా జర్మను పటాలములందు వ్యాపించెను. అప్పుడు జర్మను సోల్జర్లు ఆనందపరవశులైరి. నడివీధులలోనే ఇటాలియను పౌరులను అ జర్మను సోల్జర్లు కాగలించుకొని తమ సంతోషమును తెలియచేసిరి. హిట్లరు యొక్క ఫొటోలు ఇండ్లలోనుంచి కిటికీల ద్వారా కన్పిస్తే వాటిని జర్మను సోల్జర్లు బయటికి లాగుకొనివచ్చిరి.

ముసులోనీ కమూ త్రైయైన ఎడా ముసులోనీని కవుంటు కియానో వివాహమాడెను అందువల్ల కవుంటుకియానో మంత్రిగా చేయబడెను. కాని, కొంతకాలమునుండియు ఇరువురు మామగారిని ధిక్కరిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం కవుంటు కియానో అంటేరుసులోనీ భర్తనుని మండిపడుతూ ఉన్నాడు.

జర్మనులు చాలా దిట్టమైన సోల్జర్లు. కనుక జర్మనులను ఎదిరించి వారితో పోరాడుట చాలా కష్టం. కాని, జర్మనులతో మైత్రి మరింత కష్టసాధ్యంగా కన్పించింది. జర్మనుల మాటకు ఎదురుచెప్పలేక ప్రారంభంలో గత్యంతరంలేక జర్మనీతో ఇటలీ ఏకము కావలసివచ్చింది.

ఆరోగ్యమందిరము

సర్కసుమైదానం-గవర్నరుపేట, బెజవాడ.

ఈ యుద్ధము ముగిసేవరకు, ఇచ్చట మేము చికిత్సాలయము లెరచియున్నాము. డాక్టరు ఆచంట లక్ష్మీపతి, బి. ఎ. యం. బి. సి. యం. భిషగ్రత్నగారు ఇచ్చట చికిత్సచేయుదురు. రోగులు నివశించుటకు చక్కని సదుపాయములు గలవు.

ఆంధ్రఆయుర్వేదఫార్మసీ లిమిటెడ్. 48, హారిస్‌రోడ్డు, మౌంట్‌రోడ్డు, మద్రాసు.

మలోలినా

మలేరియా, కాలఅజార్, అప్పుడప్పుడు వచ్చు పురాణజ్వరము, లివర్, స్ప్లీను ఉబ్బరము, కామెర్లు వగైరాలకు దివ్యమైన ఔషధం. క్వినైన్ వలె దీనివల్ల దుర్గుణములు కలుగవు. జ్వరాన్ని, జ్వరలక్షణాలను, త్వరలో పోగొట్టును. మలేరియాజ్వర పీడితులను గర్భిణీస్త్రీలు కూడ వాడవచ్చును.

RAYMANN LABORATORIES, Post Box No. 12210 Calcutta.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లివరైట్సు కంపెనీ, (2) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

ఓంపోసా

క్రొత్తరక్తమును కాలువు పుష్టిత్వమును యౌవ్వనము నిచ్చును

టానిక్

స్టాకిస్టులు: దాదా అండ్ కో., మద్రాసు.

డిస్ట్రిబ్యూటర్లు: యి. సి. ఎం., పో. బా. 250, మద్రాసు.

అందరు కెమిస్టులు, డ్రగ్గిస్టులవద్ద దొరకును.

మీ వెంట్రుకలను కాపాడుటకు సాధనము

మీ వెంట్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

ఆపని చేస్తుంది...మరపురానిది...దాని అద్వితీయమైన సువాసన — పేరుకు తగినట్లు పని చేస్తుంది.

1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13.

ఒట్టో డిల్ బహార్ (రిజిస్టర్డు)

అది మనోహరమైన అత్తరు-అసాధారణమైనది. దానితో పోల్చదగినది యింకొకటి లేదు.

½ కా. సీసా రూ. 1/8/- డ్రాం సీసా రూ. 0-14-0

సోల్ ఏజంట్లు:—

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి, 2. No. A

"లివరైట్స్"

పిల్లల కడుపులో బల్లవ్రాదికి

7-10-43 ఆంధ్రదేశమందంతటను అఖండమైన విడుదల

ప్రతిభావారి దసరాకానుక

ఇందు

శ్రీకృష్ణుని జన్మదినోత్సవమున గోపికల నృత్య, గాన, వినోదములు ఆనందపారవశ్యాల చేయును.

నారదుని:—కపటనటనాకౌశలము

సత్యభాము:—భక్తవశంవదుడైన శ్రీకృష్ణుని పాదదాసుని చేయు సౌందర్యవతినన్న గర్వము

బలరాముని:—బాహుబలాతి గర్వము,

పక్షీంద్రుని:—జవసత్వ సంపన్నమనోగర్వము

పరమభక్త శిఖామణి హనుమంతునిచే వీరల గర్వము ఏవిధముగా భంగపరుపబడినది తెరపై చూచి ఆనందించితీరవలెను. ఇంతవరకు వెలువడిన చలనచిత్ర నిర్మాణములో కనివిని ఎరుగని అనంతసత్వసంపన్నుని, ఆదిమధ్యాంత రహితుని "విశ్వరూపం" ఈ గరుడ గర్వభంగమున చూచి ధన్యులుగండు.



★ ★ ★

నిర్మాతలు

డైరెక్టరు:—జి. బలరామయ్య,

అసోసియేట్సు:—యి. యస్. యన్. మూర్తి. మాణిక్యం.

కెమెరా:—పి. శ్రీధరరావు. ఆర్టు:—టి. వి. ఎస్. శర్మ.

మ్యూజిక్:—ఓ. ఆర్. రావు.

★ ★ ★

కేంద్రములు

బెజవాడ దుర్గాకళామందిరం	రాజమండ్రి రామాటాకీస్
గుంటూరు సరస్వతీ టాకీస్	కాకినాడ క్రౌన్ టాకీస్
వైజాగ్ పూర్ణా టాకీస్	తెనాలి సత్యనారాయణ టాకీస్

FOR ANDHRA & CEDED; **POORNA PICTURES, BEZWADA.**

HYDERABAD: **DECCAN FILM DISTRIBUTORS, HYDERABAD (Dn.)**

MYSORE: **RAJAKAMAL PICTURES, BANGALORE CITY.**

MADRAS CITY: **BHARATHI FILMS, MADRAS.**

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras